విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 1 మార్చి 2025 పేజీలు : 5 వెల : 2.00

# సాదాసీదాగా ఎంట్రీ

## వచ్చి రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించిన మీనాక్షి నటరాజన్



డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు.కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కూడా ఎటువంటి హడావుడి లేకుండా మీనాక్షి నటరాజన్‌ను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరికొందరు సీనియర్ నాయకులు మాత్రమే ఆమెకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఎటువంటి కాన్వాయ్ లేకుండానే ఆమెకు ఏర్పాటు చేసిన వాహనంలో ప్రాణించారు.అయితే రైల్వే స్టేషన్ నుంచి ఆమె బయటకు వచ్చే సమయంలో ఎవరి సాయం లేకుండా తన లగేజ్ బ్యాగ్ తానే మోసుకున్నారు. మరోవైపు మీనాక్షి నటరాజన్ రాక నేపథ్యంలో.. ఆమెను స్వాగతించడానికి ఎలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని టీపీపీసీ చీఫ్ ఆదేశించడంతో నగరంలో అలాంటి ఏర్పాట్లు కూడా పెద్దగా కనిపించలేదు. అయితే మీనాక్షి నటరాజన్ చెప్పడంతోనే టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ విధమైన ఆదేశాలను ఇచ్చినట్టుగా తెలుస్తోంది.అయితే చిన్న చిన్న కార్యక్రమాలకు సైతం పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తున్న ఈరోజుల్లో ఆర్భాటాలకు దూరంగా మీనాక్షి నటరాజన్ వ్యవహరించడం ప్రస్తుతం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్సాహపరిచింది. గతంలో తెలంగాణ ఎన్నికల ప్రచార సమయంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి నడిచిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు... ఆమెను రాష్ట్రానికి పార్టీ ఇంఛార్జ్‌గా నియమించడంపై ఇప్పటికే హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల సేవలను గుర్తించాలని కోరుతున్నారు.

# ఉత్తరాఖండ్ లో విరిగిపడ్డ కొండచరియలు

## శిథిలాల కింద కార్మికులు



ఉత్తరాఖండ్ లో ఘోర విపత్తు సంభవించింది. గత కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి.వాటికింద 47 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. బద్రీనాథ్ ధామ్ కు 3 కిలోమీటర్ల సమీపంలో ఈ విపత్తు సంభవించింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసులు , బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందాలు ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి. రోడ్డు నిర్మాణం కోసం కార్మికులు పనిచేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఇకపోతే, భారత వాతావరణ శాఖ ఉత్తరాఖండ్ కు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 20 సెంటీమీటర్ల వర్షపాతం పడే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రజల ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. పలు చోట్ల అండర్ పాస్ లను మూసివేసే అవకాశం ఉందని వెల్లడించింది.

# వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్




వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ సర్కారు ఎప్పటి నుండో చేస్తోన్న విజ్ఞప్తికి తాజాగా పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీంతో మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు మొదలవనున్నాయి.జీఎంఆర్‌తో మాట్లాడిన కేంద్ర మంత్రి...వాస్తవానికి శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగినప్పుడే ఆ విమానాశ్రయాన్ని డెవలప్ చేసిన జీఎంఆర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం శంషాబాద్ కు 150 కిమీ పరిధిలో మరే ఇతర ఎయిర్ పోర్ట్ రాకూడాదనేది ఆ ఒప్పందంలో ఉన్న అంశాల్లో ఒకటి. ఇంతకాలం పాటు వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి ఈ నిబంధన అడ్డమైందనే అభిప్రాయాలున్నాయి. అయితే, తాజాగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ విషయంలో జీఎంఆర్ సంస్థతో చర్చలు జరిపి ఆ సంస్థ యాజమాన్యాన్ని ఒప్పించినట్లు తెలుస్తోంది. దీంతో వరంగల్ వాసుల చిరకాల స్వప్నం సహకారం కానుంది.


# మహా కుంభమేళా

## అనేక గిన్నిస్ ప్రపంచ రికార్డులు సొంతం..



ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన "మహా కుంభమేళా" ముగిసింది. యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ఈ కుంభమేళాని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, వేల కోట్లు ఖర్చు పెట్టి ఏర్పాట్లు చేసింది.అందుకు తగ్గట్లుగా, దేశ విదేశాల నుంచి 'త్రివేణి సంగమం"కి భక్తులు పోటెత్తారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు జరిగిన ఈ హిందూ కార్యక్రమానికి ఏకంగా 66 కోట్ల మంది భక్తులు వచ్చారు.ఇదిలా ఉంటే, కుంభమేళా పలు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంటోంది. వీటిలో ఏకకాలంలో నదిని శుభ్రపరచడం, ఒకే చోట శుభ్రపరిచే కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొనడం, 8 గంటల్లోనే అత్యధిక మంది పాల్గొని హ్యాండ్ ప్రింట్ పెయింటింగ్ చిత్రాలను రూపొందించడం వంటి రికార్డులు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద శాంతియుత సమావేశంగా రికార్డులు సాధించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి కుంభమేళాకు 60 కోట్లకు పైగా భక్తులు రావడం కూడా ఒక రికార్డు.

# ఇంటర్ పరీక్షలపై సీఎస్ కీలక సూచన...





ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5వ తేది నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమీక్షించారు.ఈ సమీక్షలో ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ శ్రీ. కృష్ణ ఆదిత్య, జిల్లాల కలెక్టర్ లు, డిజిపి తెలంగాణ, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లు. జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షా నిర్వహణ కమిటీలు వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఇంటర్ పరీక్షలపై జరిపిన సమీక్షలో సీఎస్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షలు సజావుగా జరిపేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, జిల్లా అధికారులతో పరీక్షా నిర్వహణకు సమీక్షాసమావేశాలు నిర్వహించి రెవెన్యూ, పోలీస్, పోస్టల్, వైద్య, రవాణా, విద్యుత్ అధికారులకు ముందస్తు ఏర్పాట్లకై సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.చేతి గడియారంతో సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడవన్నారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోన్ లను అనుమతించడం, ఉపయోగించడంపై నిషేదం విధించామన్నారు. బోర్డ్ అధికారులు ముందస్తుగా అనుమతించిన విద్యార్థులకు సహాయకులను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతిస్తామన్నారు. పరీక్షా కేంద్రాలను సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణలో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని సీసీ కెమెరాల ద్వారా 24/7 పర్యవేక్షించి.. అక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## కనుల పండువగా కురవి వీరభద్రుడి కల్యాణం

# భారీగా తరలివచ్చిన భక్తజనం




కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కల్యాణం భారీగా తరలివచ్చిన భక్తజనం నడుమ కన్నుల పండువగా కొనసాగింది. స్వామి వారు ఆలయంలో ఉదయం నుంచి కల్యాణ గడియల వరకు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేక పూజలు, అభిషేకాలతో శివనామస్మరణతో ఆలయ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కురవిలో గ్రామ సేవ , ఎదుర్కోలు నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు స్వామి కల్యాణం జరిగింది.కల్యాణ మహోత్సవానికి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య,ఈవో సత్యనారాయణ దంపతులు, అంబటి వీరభద్రం, ఎర్ర నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను అందజేశారు. జాతరలో ఎలాంటి ఘటనలు జరగకుండా తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిశోర్, రూరల్ సీఐ సరవయ్య ఆధ్వర్యంలో బందోబస్తు కొనసాగించారు.

# వేములవాడ ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



**-కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న టైలర్స్ అసోసియేషన్ సభ్యులు....**

**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరలు జరుపుకున్నారు, అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు, ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్యకాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించ లేకపోతున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేష్, క్యాషర్ ఖాజా నహిముద్దీన్ (పాషా ) ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ, సంయుక్త కార్యదర్శి అన్నె సంగీత, సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మోహన్, భాగ్యశ్రీ, మధుమిత , లహరి, వేముల వజ్రమ్మ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత చికెన్ మేళా ఎగబడిన జనం...



**-ఐదు నిమిషాలలో 150 కిలోల చికెన్ ఫ్రై..1000 బాయిల్డ్ ఎగ్స్ మాయం..**

**-బర్డ్ ఫ్లూ భయాన్ని పోగొట్టేందుకు చికెన్ వ్యాపారుల వినూత్న ప్రయత్నం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ బాబా చికెన్ సెంటర్ మహమ్మద్ మహమున్ మరియు సన్స్ ఆధ్వర్యంలో వెంకాబ్ చికెన్ వారి సారథ్యంలో ఉచిత చికెన్ ఎగ్స్ మరియు స్నాక్స్ పంపిణీ. ఈ సందర్భంగా చికెన్ వ్యాపారస్తులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో బర్డ్ ఫ్లూ భయం కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే దీంతో చికెన్ , కోడిగుడ్లు కొనేవారు కరువయ్యారు. చికెన్ మార్కెట్లు వేలవేల బోతున్నాయి. ఈ క్రమంలో జనాల్లో బర్డ్ ఫ్లూ భయాన్ని పోగొట్టేందుకు చికెన్ సెంటర్ల యజమానులు ఫ్రీ చికెన్ మేళాను నిర్వహించారు. జనాలకు చికెన్ ఫ్రై ఉడికించిన కోడిగుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. దీంతో జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు. దాదాపు 150 కిలోల చికెన్ ఫ్రై , 1000 ఉడకబెట్టిన కోడిగుడ్లు కేవలం ఐదు నుంచి పది నిమిషాలలో అలా మాయమైపోయాయి. చికెన్ను కోడిగుడ్లను బాగా ఉడికించి తినడం వలన బర్డ్ ఫ్లూ రాదని ప్రజలు భయపడాల్సిన పనిలేదని చికెన్ సెంటర్ వ్యాపారస్తులు అవగాహన కల్పించారు. వారి ప్రయత్నాన్ని జిల్లా అధికారులు సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కదువు సోమయ్య , రవి కుమార్ , బిఆర్ఎస్ నాయకులు కొలుపుల అమరేందర్ , కిరణ్ , శంకర్ , మైనార్టీ నాయకులు షేక్ మీరా భాయ్ , మహమ్మద్ జహంగీర్ , సలావుద్దీన్ , ఇక్బాల్ చౌదరి , సూజాఉద్దీన్ , షానూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ జైలు శిక్ష...

**గంభీరావుపేట ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**

అతి వేగంగా అటో నడిపి చిన్నారి మృతికి కారణమైన అటో డ్రైవర్ కి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.4100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అదనపు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కావేటి సృజన శుక్రవారం తీర్పు చెప్పినారని గంభీరావుపేట ఎస్ఐ శ్రీకా0త్ తెలిపారు. 29 జూన్ 2016 న గంభీరావుపేట మండలం దమనపేట కి చెందిన చిన్నారి గుగులోతు సంజన(7) తన ఇంటి ఎదుట నిలబడి వుండగా గంభీరావుపేట కి చెందిన అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ అతి వేగంగా వచ్చి సంజన ని ఢీ కొట్టడంతో మరణించినది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ రిమాండ్ కి తరలించారు. కోర్టులో పి.పి. సతీశ్ గౌడ్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

# వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లలు మృతి..



**గంభీరావుపేట ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి వెంకటి కి చెందిన మేకల మందపై వీధి కుక్కలు దాడి చేసి 13 మేక పిల్లలను చంపేశాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వెంకటి ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్

**హసన్పర్తి ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ ద్వారా నోబుల్ బహుమతి పొందిన సందర్భంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల భూపాలపల్లి నందు విద్యార్థినిలు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. విజయలక్ష్మి ప్రారంభించారు. దీనిలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి టి. శిరీష, రసాయన శాస్త్ర విభాగాధిపతి కే.శైలజ, జీవశాస్త్ర విభాగాధిపతులు కే. విజయ, డాక్టర్ డి. స్నేహలత మరియు డాక్టర్ ఏ.మమత, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుమేర జీనత్,గణిత శాస్త్ర విభాగాధిపతి ఏ.సమత , సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి పి.ఆశీర్వాద, విద్యార్థినులతో పలు ప్రయోగాలు చేయించారు. ఈ ప్రయోగాలను గ్రంథాలయాధికారి కే.మోహన్ రావు,తెలుగు అధ్యాపకులు టి. నరసింహస్వామి, పలువురు అధ్యాపకురాల్లు సందర్శించారు.

# ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి గారు ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సి.వి. రామన్ జయంతిని పురస్కరించుకొని టెక్టోపియా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. 2025 పేరుతో ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా నిట్ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్ కుమార్ విచ్చేసి విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారుచేసిన భౌతిక శాస్త్రంలో 70 ఎగ్జిబిట్స్, రసాయన శాస్త్రంలో 30 ఎగ్జిబిట్స్,జీవశాస్త్రంలో 50 ఎగ్జిబిట్స్ ను పరిశీలించి,వాటి వివరాలను అడిగి తెలుసుకొని,ఇందులో రైతులు పండించే పంటలకు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా ఆధునిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఎగ్జిబిట్స్ జీవ వైవిధ్యంతో తయారు చేయబడిన ఎగ్జిబిట్స్, ఆటోమేటిక్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పురాతన కాలంలో ఉపయోగించిన టెలిగ్రామ్ ఎగ్జిబిట్, వర్షపు నీరును నిలువచేసి పంటలకు ఉపయోగించుకునే ఎగ్జిబిట్ జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలను,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించే ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎగ్జిబిట్స్ ను తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించాడు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పరిశోధనలు చేయాలని విద్యార్థులు దేశాభివృద్ధి సాంకేతికత వినియోగంతో పాటు నూతన ఆవిష్కరణలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఎక్కడ ఆవిష్కరణలు చేస్తారో అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని సృజనాత్మకతను పెంపొందించేలా విద్యార్థులకు బోధన చేపడుతున్నామని, తద్వారా సమాజంలో నూతన ఆవిష్కరణలు చేయడానికి అవకాశం ఉంటుందని దేశ పురోగమనానికి విద్యార్థులే కీలకమని,ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఎదగాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సైన్స్ పై ఆసక్తిని పెంచుకొని,భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, విద్యార్థులలో ప్రతిభను వెలుగు తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఇందులో బహుమతి పొందిన కొన్ని నమూనాలు రైతులు పండించిన సోయా మక్కా, గోధుమ,వడ్ల,మొదలైన వాటిని ఆరబోసినప్పుడు అటు ఇటు తిరిగేయడం కష్టతరం అవుతుంది. ఈ మిషన్ వల్ల ఆహారధాన్యాలను సులభంగా తిరిగేయవచ్చు. ఎలాంటి ఇంధన ఖర్చులు లేకుండా సోలార్ ద్వారా వచ్చే సౌర శక్తిని మోటార్ కు అమర్చితే ఇది పనిచేస్తుంది. ఈ యంత్రానికి అమర్చిన గిరిక తిరగడం వల్ల అవి త్వరగా ఆరుతాయి. డ్రైవర్ ను అలర్టు చేసేలా వాహనదారులు రోజుల తరబడి వాహనాలను నడుపుతూ నడుపుతూ ఉంటారు. వారికి నిద్ర సరిపోక వాహనాలను నడిపేటప్పుడు కళ్ళు అప్పుడే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి ఈ నేపథ్యంలో రూపొందించిన ఈ పరికరం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు డ్రైవరు కళ్ళు ముయగానే వాహనంలో ఏర్పాటుచేసిన సెన్సార్ ద్వారా బీఫ్ అనే సౌండ్ మోగుతూనే ఉంటుంది. దీనితో డ్రైవర్స్ అప్రమత్తం అవుతారు. టన్నెల్ లలో ఆటోమేటిక్ లైటింగ్ సిస్టం టన్నెల్ లో లైటింగ్ సిస్టం లేక వాహనాలు ప్రమాదాలకు గురవుతూ ఉంటాయి. ఈ ప్రయోగం ద్వారా విద్యుత్తును ఆదా చేయడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చు. మైక్రో కంట్రోలర్ సెన్సార్ ద్వారా టన్నెల్లోకి వాహనం ప్రవేశించిన వెంటనే విద్యుత లైట్లు ఆన్ అవుతాయి,వాహనం వెళ్ళిపోగానే ఆ లైట్లు ఆఫ్ అయ్యేలా రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జాతర విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసిన వినోద్ రెడ్డి



**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ లో మహా శివరాత్రి జాతర 2025 అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి కె వినోద్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 2,55,675 లక్షల మంది భక్తులు ప్రస్తుతము వరకు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారని, మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి కి, వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ కి మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులందరికీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి



**-హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్...**

**-వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష....**

**-హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఏ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం రాజు అనే వ్యక్తి మరణించడం జరిగింది. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతుని తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు రాజు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ కార్యదర్శి మోహన్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ గోపల్లి రమేష్ బోల యాదగిరి గణేష్ శేఖర్ ముదిరాజ్ జూలపల్లి శ్రీనివాస్ పురుషోత్తం సురేష్ రామస్వామి మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్షెట్టిపేట వాగేశ్వరి కళాశాల లో ఫేర్వెల్ డే




**లక్షెట్టిపేట (మనవార్త రిపోర్టర్ మధు చారి)**వాగేశ్వరి కళాశాల ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వేడుకను పురస్కరించుకుని స్థానిక హాల్ లో ""వీడ్కోలు సమావేశ" వేడుకను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ మాట్లాడుతూ. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని, ఇష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వాగేశ్వర కాలశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో, వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారని, ఈ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని అప్పుడే ఈ ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పుప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి,వెన్నంపెల్లి మహేందర్,గాదాసు సాగర్, గడిగొప్పుల శ్రీనివాస్, గుజ్జేటి నరేశ్, చంద వెంకటరమణ, చిలుకూరి వంశీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సర్ సివి,రామన్ సైన్స్, జాతీయ దినోత్సవం



**గంభీరావుపేట ఫిబ్రవరి 28 వనవార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గల గాంధీ స్కూల్లో శుక్రవారం రోజు సార్ సి వి రామన్,సైన్స్ జాతీయ దినోత్సవం, పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాలములైన విజ్ఞాన పరిశోధనలు చేశారు. పిల్లలు చేసిన కొన్ని పరిశోధనలు, గాలి నీరు కాలుష్యం కాకుండా ఎలా నివారించవచ్చు, మరియు కోతులను తరిమికొట్టే యంత్రాలు, గన్ , ఏటీఎం, ప్రింటర్ మిషన్, సోలార్, వివిధ రకాలైనటువంటి యంత్రాలు తయారుచేసి అవి ఎలా పని చేస్తాయో విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకాంత్ తో పాటు రామచంద్రం, దేవరాజు, అంబేద్కర్, రాజు , ఇన, రమ్య, స్వరూప పాల్గొన్నారు.

# జాతీయ విజ్ఞాన దినోత్సవం...



**గంభీరావుపేట ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. విజయలక్ష్మి అధ్యక్షతన మాథ్స్, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ,కంప్యూటర్ సైన్స్ శాస్త్ర విభాగాల అధ్యాపకులచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సి.వి.రామన్ కి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈరోజు దేశం అభివృద్ధి పదంలో నడుస్తుంది అంటే అది సైన్స్ ద్వారానే సాధ్యమవుతుందని, పారిశ్రామిక,వైద్య విద్య, వ్యవసాయ రంగాలలో అత్యున్నత అభివృద్ధి స్థానములు నిలబెట్టటానికి,మానవ జీవనశైలి అభివృద్ధిలోఈ సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మోడల్స్, పోస్టర్స్, ఉపన్యాస, రంగోలి, ఎస్సే రైటింగ్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఇట్టికార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, ఐ కు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ. పాక. ధర్మపురి, డబ్ల్యు ఈ సికోఆర్డినేటర్ వి. వాణి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్. కే.వీ. బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ మహేష్, జగన్నాథం శ్రీనివాస్, మహేష్, భార్గవి, శైలజ,దీపిక తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య



**గజ్వేల్ ఫిబ్రవరి 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య , ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఎర్రవల్లిలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మర్కంటి కనకయ్య మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించారని, వారి హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, అన్నారు, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజకీయాల గురించి చర్చించారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని, ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, కెసిఆర్ తెలిపారని అన్నారు, అన్ని విధాల అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారని అన్నారు.

# సైకిళ్లు సిద్ధం..తీసుకెళ్లడానికి మీరు సిద్ధమా...

**-మంచి మార్కులు సాధించి సైకిల్ మీ సొంతం చేసుకోండి..**
**-విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 70 సైకిళ్ళు ఇవ్వడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని మంచి మార్కులు సాధించి అట్టి సైకిళ్లను తీసుకెళ్లడానికి కష్టపడి చదివి సిద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. 192 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదువుతున్న 6074 మంది విద్యార్థిని , విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదవాలని అత్యధిక మార్కులు తెచ్చుకున్న 70 మంది విద్యార్థినీ , విద్యార్థులకు సైకిల్స్ ఇవ్వడమే కాకుండా జిల్లా కలెక్టరేట్లో వారిని , వారి తల్లి దండ్రులను పిలిచి సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు సి ఎస్ ఆర్ క్రింద ఈ సైకిల్లు అందచేసిన ఐఓసీఎల్ మరియు నిర్మాణ్ యాజమాన్యానికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఓసీఎల్ , నిర్మాణ్ ప్రతినిధులు , అడిషనల్ కలెక్టర్ గంగాధర్ , డీఈవో సత్యనారాయణ , ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం



**-పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు...**
**ఫిబ్రవరి28జీ హన్మకొండ జిల్లాజీ పరకాల మండలం(మన వార్త ప్రతినిధి రమేష్)**
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అదేశాలమేరకు పలు వార్డులలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడా శ్రీనివాస్ అధ్యక్షతనా ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి,ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన,మరియు ఎస్సి వర్గీకరణతో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,1,2,3 వార్డుల మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ,కుంకుమేశ్వర అలయ కమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటి సభ్యులు సోదా రామకృష్ణ,పావుశెట్టి వెంకన్న,బండి సదానందం, ఎండి రంజాన్ అలీ,నల్లెళ్ల అనిల్ కుమార్,దుబాసి వెంకటస్వామి,పసుల రమేష్,చిన్నల గొనాద్,బుర్ర రాజ మొగిలి,బండి సదానందం గౌడ్ నల్లెల అనిల్, డాక్టర్ మడికొండ శీను,పాలకుర్తి శ్రీనివాస్, వార్డ్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో జరిగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి....



**-యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. మార్చి 1 శనివారం నుండి 11 మంగళవారం వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో ఏడవ తేదీన శ్రీ లక్ష్మీనరసింహుడి ఎదుర్కోలు ఉత్సవం. 8వ తేదీ శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం. 9వ తేదీ ఆదివారం స్వామివారి దివ్య విమాన రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ప్రతిరోజు ఉదయం రాత్రివేళలో స్వామివారికి అలంకార. వాహన సేవలు ఉంటాయన్నారు. ప్రతిరోజు ప్రముఖుల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొండపైకి వాహనాలకు టోల్ ఫ్రీ ఉంటుందని , వేసవికాలం ప్రారంభమైన దృశ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు మంచినీటి సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు 2500 భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగిందని , బ్రహ్మోత్సవాలకు 3 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించామని తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి భక్తులు జరిపించే ఆర్జిత సేవలు రద్దు చేశామని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ బర్కత్ పుర పట్టణంలోని యాదగిరి భవన్ నుండి బుధవారం రోజు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి ప్రారంభించిన అఖండ జ్యోతి యాత్ర హైదరాబాద్లోని ఉప్పల్ ఘట్కేసర్ మీదుగా బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ భువనగిరి గుండా మార్చి ఒకటవ తేదీ శనివారం రోజు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని ఆలయ డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ అఖండ జ్యోతి యాత్ర చైర్మన్ సత్తి వెంకట్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి , అలయ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి..**
**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి)**:మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ,ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు,67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు,5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు,పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్,డీఎల్పీఓ గంగాభవాని,పోస్టల్ అధికారి పాపాజీ,ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్,ఏటీవో అన్వర్ హుస్సేన్,విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి,ఎంవిఐ వేణుగోపాల్,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారికి స్వర్ణ కవచం పుష్పయాగం....




**-నేటితో స్వర్ణగిరి క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు..**
**-అంగరంగ వైభవంగా 9 రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు వాహన సేవలు..**
**-ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం సాయంత్రం ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ వారి వైభవోత్సవ మంటపంలో ఉభయ దేవేరులతో శ్రీ వారిని స్వర్ణ కవచంతో అలంకరించి కొలువుదీర్చారు. అనంతరం స్వామివారికి ద్వాదశారాధనం 12 సార్లు తిరువారాధన చేశారు. అనంతరం వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో రూపొందించిన చక్రాబ్జ మండలమును అర్చించి స్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. సర్వభూపాల వాహనంలో స్వామి అమ్మవార్లను కొలువుదీర్చి ఆలయ మాడ వీధులలో సప్తావరణం కార్యక్రమంలో భాగంగా ఏడు సార్లు ఊరేగించారు. ధ్వజావరోహణం దేవత ఉద్వాసనతో బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి




**-ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి...**
**-పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు....**

**ములుగు పిబ్రవరి 28 మనవార్త**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25 శాతం మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు.ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్ పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి..





**-ములుగు జిల్లా ఏఎంఓ మల్లారెడ్డి,డిఎస్ఓ జయదేవ్..**

**వాజేడు పిబ్రవరి 28 మనవార్త**

విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని ములుగు జిల్లా ఏ ఎం ఓ మల్లారెడ్డి అన్నారు వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఏ ఎం ఓ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని అన్నారు. నిజజీవితంలో విద్యార్థులకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని మల్లారెడ్డి అన్నారు విద్యార్థి దశలోనే సైన్స్ పై మక్కువ పెంచుకొని పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలను చదువుతూ అదనంగా కావలసిన సమాచారాన్ని ఉపాధ్యాయులు,వార్తాపత్రికలు ,ఇంటర్నెట్ ద్వారా సేకరించి సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని ఆయన అన్నారు.ఎగ్జిబిట్స్ తయారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, కుమార్ బాబులను ఆయన అభినందించారు.ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. సివి.రామన్ సముద్రంపై ప్రయాణం చేస్తూ అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచానికి తెలియజేశారని ఆయన అన్నారు మన చుట్టూ అనేక అంశాలు సైన్స్ తో ముడిపడి ఉంటాయని మనం వాటిని గుర్తించలేకపోతున్నామన్నారు ప్రతి విద్యార్థి చూసే అంశాలను శాస్త్రీయ దృక్పథంతో చూస్తే అందులో నిగూఢమైన సైన్స్ ఉందని దాన్ని వెలికి తీసి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఆలోచన విధానం ఉండాలని వెంకటేశ్వరరావు అన్నారు.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని విద్యార్థులకు ఎంఈఓ తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులచే ఎగ్జిబిట్లు తయారు చేయడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.హెచ్ఎం ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు స్థిమితంగా ఉండక మార్పు చెందుతూ ఉంటాయని వాటిని గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలు ఉపయోగపడే అంశాల వైపు మళ్ళించి వారిని ప్రయోజకులు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అని అన్నారు.అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని విపులీకరించి నోబెల్ బహుమతి పొందిన సివి రామన్ గురించి భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన సేవల్ని ఆనందరావు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్ మల్లయ్య ఆనంద్ రవి కుమార్ బాబు శ్రీకాంత్ ప్రభాకర్ రాజేష్ రాజ్యలక్ష్మి అమ్మాజీ రాని వస్య మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైటెక్ మొక్కజొన్న నకిలీ విత్తనాలతో నష్టపోయిన అరుణాచలపురం రైతులు



**-నష్ట పరిహారం ఎవరు అందిస్తారు..**

**వాజేడు పిబ్రవరి 28 మనవార్త**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని అరుణాచాలపురం గ్రామ రైతుల ఆవేదన వివరాల్లోకి వెళితే హైటెక్ మొక్క జొన్న కంపినీ పేరుమీద నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోషం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంగా రైతులు ఆవేదన మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి..




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి )**

ఎం సి పి యు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎంసీపీ ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి విఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణం అవుతున్నది.ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి. వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలి, హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్స్ ని అమలు చేయాలి. బడ్జెట్లో విద్య, వైద్య, మహిళ, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలి. గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్న పేద ప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలి వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలి. ప్రభుత్వ భూములను చట్టంలో ఉన్న వసుగులు ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలి. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలి. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాల్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలి.ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి. ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకుచర్యలు తీసుకోవాలి. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలి. అని డిమాండ్ చేశారు ఎంసీపీ ఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఏఐఎఫ్టి డబ్ల్యు హైదరాబాద్ అధ్యక్షురాలు వి. అనిత కమిటీ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, యం డి సుల్తానా బేగం, అమీనా బేగం ఇందిరా, డి లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు.....



**పుట్టినరోజు వేడుకలు ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**
**-పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు...**
**-విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ మొక్కలు నాటిన అభిమానులు...**

కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కడ్తాల్ పట్టణంలోని హైదరాబాద్ - శ్రీశైలం రహదారి పక్కన మిల్క్ చిల్లింగ్ కేంద్రం వద్ద కేక్ ను కడ్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, ఆమనగల్లు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా ల కేక్ ను కట్ చేసి అభిమానులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జి వి జి అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. కడ్తాల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పోతుగళ్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు భోజన ప్లేట్స్ ను అందజేశారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలోని రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవియా నాయక్, నాయకులు వేలి వెంకటయ్య, రమేష్, గోపాల్, చంద్రమౌళి, దోనాదుల కుమార్, మండల యూత్ వింగ్ అధ్యక్షుడు ఇర్షాద్, కడ్తాల్ గ్రామ యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, జీవిజీ అభిమాన సంఘం అధ్యక్షుడు కొప్పు శ్రీకాంత్, సురేష్, హెచ్ ఆర్ మహేష్, శ్రీను, సాయిలు, మహేష్, రవి, యాదయ్య, కొప్పు శ్రీకాంత్, కొప్పు మహేష్, శ్రీను, కంబాలపల్లి అంజి, కంబాలపల్లి వెంకటేష్, శ్రీకాంత్, మహేష్ యాదవ్, లింగరి కిషన్, శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన జిల్లా కలెక్టర్....



**-ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వార్డు వార్డు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లతో కలిసి ఉదయం 5.30 గంటలకు చౌటుప్పల్ మున్సిపాలిటీని 16 , 20 గల వార్డులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగముగా ఇంటింటికి తిరుగుతూ అమ్మ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ని అని అంటూ ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు సరిపోను నీళ్లు వస్తున్నాయా రోజు అని అడుగుతూ , వాటర్ మెన్ శంకర్ ను పిలిచి రోజుకి ఇంటింటికి ఎన్ని నీళ్లు ఇస్తున్నారని , మిషన్ భగీరథ నీళ్లు ఎన్ని ఇస్తున్నారని అడిగి తెలుసుకొని ప్రతిరోజు ఇంట్లో మనిషికి 130 లీటర్ల చొప్పున నీళ్లు ఇవ్వాలని వాటర్ మెన్ ను ఆదేశించారు. వాటర్ ట్యాంకులు పరిశీలించి నిర్మాణం ఎందుకు ఆలస్యం అవుతుందని , ఈ.ఈ మిషన్ భగీరథ తో మాట్లాడి అట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు వేడి చేసి చల్లార్చి త్రాగాలని , ఆర్. ఓ నీరు తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని సూచించడం జరిగింది. మిషన్ భగీరథ నీళ్లు ప్రజలకు ఇచ్చే ముందు మున్సిపాలిటీలోని ప్రజలకు ఆటోలో మైక్ ద్వారా టాం టాం చేసి తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ముద్దం కవిత ఇంటికి వెళ్లి నేను జిల్లా కలెక్టర్ ను వచ్చాను అని చెప్పి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి రేషన్ బియ్యం ఇస్తున్నారా , ఉచిత కరెంటు వర్తిస్తుందా లేదా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ క్రమంలో ప్రజలు మేము పేద వారము మేము కూరగాయల వ్యాపారం రోడ్డు మీద చేసుకుంటానని చెప్పడం జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది రోడ్డు మీద కూరగాయలు అమ్ముకునేందుకు అభ్యంతరం చెప్తున్నారని కవితాబ్ కలెక్టర్ కు తెలుపగా వెంటనే కలెక్టర్ ముద్దం కవితకు ఏదైనా ఒక షాపు అమ్ముకోడానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముద్దం కవితకు ఒక కుమారుడు ఆరో తరగతి పూర్తి అయినది ఏడో తరగతి చదువుకొనుటకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించవలసిందిగా కోరడంతో కలెక్టర్ స్పందించి విద్య శాఖ అధికారిని పిలిచి శివ క్రాంతికి అనే విద్యార్థికి వచ్చే సంవత్సరం ఏడో తరగతి అడ్మిషన్ ఇప్పించ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఓపెన్ ప్లాట్లలో చెత్తాచెదారం వేసిన వారికి వెంటనే నోటీసు ఇచ్చి జరిమానా విధించవలసిందింగా సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించినది.హాస్పిటల్లో అన్ని టెస్టు లు చేయాలని , ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రైవేట్ ల్యాబ్ కి పంపిస్తే అట్టి వారి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తహసిల్దార్ హరికృష్ణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు...



**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):**
టైలర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట టైలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద కుట్టుమిషన్ ను కనిపెట్టిన టైలర్ పితామహుడు విలియం ఎల్లాస్ హెూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్న నేసిన వస్త్రాలను మనిషికి తగ్గట్లు వినియోగ దారుల అభిరుచికి అనుగుణంగా దుస్తులను కుట్టడం ఒక మంచి కళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు కుసుమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల మహేశ్వర్, ప్రధానకార్యదర్శి తుమ్మ మల్లికార్జున్, కోశాధికారి ఎలగందుల శ్రీహరి, టైలర్ అసోసియేషన్ సభ్యులు సత్యం, రవిందర్, మహేందర్, సుధాకర్ ,వీరాస్వామి,రజినీకర్, సతీష్, శ్రీనివాస్, శ్రీధర్,భాను, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రెడీమేడ్ ఫ్యాషనతో కుదేలవుతున్న 'టైలర్లు'...



**కరీంనగర్, ఫిబ్రవరి28(మనవార్త )**
ప్రస్తుత కాలంలో ఎన్నో సంవత్సరాల నుండి టైలరింగ్ వృత్తిని నిర్వహిస్తున్న వారు జీవనోపాధి సరిగా లేక ఇబ్బందులకు గురవుతున్న సందర్భాలు ఎదురయ్యాయి. ప్రస్తుత కాలంలో రెడీమేడ్ ఫ్యాషన్ రంగంతో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది. ఒకపుడు ప్రతీ గ్రామంలో కుట్టుమిషన్ల చప్పుడు వినిపించేది. ఆన్లైన్ షాపింగ్ వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడంతో టైలరింగ్ వృత్తికి ఉపాధి కొరవడుతూ వస్తోంది. ఆన్లైన్లో ఆర్డర్ చేయడం అవి నచ్చకపోతే వాటిని మార్చి మరో జతను ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉండటంతో చాలామంది యువత ఆన్లైన్ షాపింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ఒకవేళ నేరుగా చూసి కొనుక్కోవాలనుకుంటే ఆఫర్లతో అదరగొట్టే రెడీమేడ్ దుకాణాల్లోకి వెళ్తున్నారు. ఒకప్పుడు దుస్తుల రంగు, నాణ్యత చూసి నాలుగేళ్లు మన్నే వాటిని అదీ పెద్దలు దగ్గరుండి పిల్లలకు కొనిచ్చేవారు. కానీ నేడు పిల్లలే ఆన్లైన్ షాపింగ్‌తో నచ్చిన రంగులో దుస్తులను కొనడంతో దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య పడిపోతూ వస్తోందని ప్రస్తుతం టైలరింగ్ వృత్తిని నిర్వహిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా వృత్తి నైపుణ్యాన్ని ప్రభుత్వాలు గుర్తించి మా ఉపాధి మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఫస్ట్ సినిమాకే అవార్డులు

## చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్లు.. అయినా రానీ క్రేజ్..



అందరి దృష్టిని ఆకర్షించింది తెలుగమ్మాయి రీతూ వర్మ. అందం, అభినయంతో ఆకట్టుకుంది. తొలి కే ఏకంగా నంది, ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సొంతం చేసుకుంది.ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలోనే మోస్ట్ క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు.మొదటి తోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. శ్రీ విష్ణు సరసన స్వాగ్ తో గతేడాది ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు మజాకా మూవీతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. సందీప్ కిషన్ హీరోగా నటించిన సూపర్ హిట్ అయ్యింది.తెలుగుతోపాటు అటు తమిళంలోనూ వరుస లు చేస్తుంది. ఇప్పటివరకు తెలుగులో ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ సూపర్ హిట్టు. కానీ ఇప్పటికీ సరైన క్రేజ్, స్టార్డమ్ మాత్రం రాలేదు.కానీ ఆ రూమర్స్ లో నిజం లేదని తెలిసింది. ప్రస్తుతం నటనకు ప్రాధాన్యత ఉన్న లను ఎంచుకుంటుంది రీతూ వర్మ. ఇప్పుడు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడ సైతం ఫుల్ బిజీగా ఉంటుంది.

## మృతదేహం బయటికి తీయించేవరకుపరిస్థితులుసమీక్షిస్తూన్నకల్వకుర్తి ఎమ్మెల్యే



**ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి**
మృతదేహం బయటికి తీయించేవరకుపరిస్థితులుసమీక్షిస్తూన్నకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం లోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ని కోనేరులో రెండు రోజుల క్రితం జేపీ నగర్ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్న ఓమెష్ పడిపోయాడు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థి ఆచూకీ కోసం ఐదు మోటర్లను తెప్పించడం జరిగింది. చివరికి విద్యార్ధి ఆచూకీ కోసం జిల్లా ప్రభుత్వయంత్రాంగం,పోలీసులు,అధికారులు కష్టపడి శుక్రవారం మృతదేహం కనుగొని ఎన్డీ ఆర్ ఎఫ్ బృందం సభ్యులు క్రేన్ సహాయంతో మృతదేహాన్నివెలికితీశారు. ఈ సందర్భంగాఎన్డీ.ఆర్.ఎఫ్. అధికారి మరియు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కోనేరు ప్రక్కన మరొక కోనేరు ఉండటంతో ఆ కోనేరు నీటిని తోడి వేసి చూడగా,10 ఫీట్ల లోతు లో మృతదేహం కనిపించినట్లు గుర్తించారు. ట్రైన్ లో విద్యార్థి మృతదేహాన్ని బయటికి తీయడం జరిగింది. వెల్దండ గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు భక్తులు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ కు సన్మానం...




**జమ్మికుంట, ఫిబ్రవరి28(మనవార్త )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో భాగంగా సూర్యా టైలర్ శంకర్, శ్రీనివాస్ లకు శాలువా కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రోత్సహకంగా కానుక అందజేశారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయితు రమేష్,ట్రెజరర్ రేణుకుంట రాజు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, నీలకంఠం, సురేందర్, మురళి, రమేష్ మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు..





**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):** జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో కళాశాల వైస్- పిన్సిపాల్ డా. ఓదెలు కుమార్ అధ్యక్షతన సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలతో పోల్చినపుడు వైజ్ఞానిక రంగంలో దూసుకుపోతుందని భవిష్యత్ లో వైజ్ఞానిక రంగంలో విద్యార్థుల పాత్ర ఎంతో ఉందని స్పష్టం చేశారు.అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా సీవీ రామన్ ప్రభావము, వాటి యొక్క అనువర్తనాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా. కె.గణేష్, వీ.కిరణ్ కుమార్, సీ. రాజకుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, డా. మాధవి, డా. ఎంబాడి రవి, శ్రీనివాస్ రెడ్డి, మమత, డా.రవిప్రకాష్, డా. సుష్మ , డా. శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీనివాష్, సాయికుమార్, రమేష్, అరుణ్ రాజ్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందుయంసిపిఐ(యు) ధర్నా వినతి పత్రం...




**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):** యం సిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ (యు) ఆధ్వర్యంలో ధర్నా చేసి తాసిల్దార్ రమేష్ బాబు కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (యు) నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. అందుకోసం ప్రజలు చేసిన త్యాగం వెలకట్టలేనిది. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రాష్ట్ర ఖజనాను దివాలా తీయించి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీరు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారంటీలతో పాటు నాలుగు వందల ఇరవై హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి బిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారంకన్నా చేసిన ఎన్నికల 6 గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారనీ తెలిపారు.ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్టు బిజెపి నియంతృత్వ అవినీతి బిఆర్ఎస్ తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమే కారణం అవుతున్నది.ఈ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ, పిట్టల సుజాత, పట్టు తిరుపతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారంలో వొత్తిళ్లకు వ్యక్తి ఆత్మహత్య..



**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):** వడ్డీ వ్యాపారంలో వొత్తిల్లు రావడం తో మనస్తాపానికి గురై వడ్డీ వ్యాపారి ఆత్మహత్య చేసుకోగా మృతి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పట్టణ సీఐ రవి వివరాల ప్రకారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సాన శ్రీకాంత్(36) గత పది సంవత్సరాలు గా గిరి గిరి వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని వ్యాపారంలో కొంతమందికి లక్ష నుండి రెండు లక్షల వరకు అప్పుగా ఇచ్చినాడని ప్రస్తుతం వారు ఆ డబ్బులను తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ప్రతిరోజు బాధపడేవాడని,మనస్తాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం తన ఇంటిలోని ఫ్యాన్ కు డోర్ కర్టెన్ తో ఉరి వేసుకోగా కుటుంబీకులు గమనించి జమ్మికుంట లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతిని భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.